## పాబంది ఇప్పుడే మంచిగుంది..



జనగామ చౌరస్తా, నవంబర్ 21 : నాకు నలుగురు కొడుకులు. ఇరవై ఎకరాల భూమి ఉంది. నలుగురికి సమానంగా పంచిన. చిన్నకొడుక్కు ఇంకా అర ఎకరం భూమి పట్టాకు ఎక్కాలే. దానికోసం తైసిల్ ఆఫీస్‌కు వచ్చిన. భూమి పేరుమీదికి చేసుకోవాల్నంటే ఇప్పుడు ధరణి మంచిగుంది. అబద్ధం ఆడకుంట, అవకతవకలు నడవకుంట ధరణి పోర్టల్ ముక్కుసూటిగుంది. అప్పట్ల పట్టా చేసుకునేందుకు వస్తే ఈనను కాదనుకుంటా ఆయన మాట్లాడేది, ఆయనను కాదని ఈనె మాట్లాడేది. మనుసులను చూస్కుంట తిర్గేది. ఇగ గిదేనా తెలిసినోడు ఉంటడు, తెల్వనోడు ఉంటడు. చేసిన పని ఎనుకకు రావొద్దన్నట్టు కేసీఆర్ ధరణి తీసుకొచ్చిండి. పాబంది ఇప్పుడే గట్టిగయింది.

*- జూకంటి భిక్షపతి, రైతు, వడ్లకొండ*

## గతంలో కరెంట్‌తో ఇబ్బందులు పడేది..



జనగామ చౌరస్తా, నవంబర్ 21 : నేను పదేళ్లుగా ఇంటర్నెట్, జిరాక్స్ సెంటర్ నడుపుతున్న. నిరుద్యోగులు, కాలేజీ విద్యార్థులతోపాటు ఇసుక లారీల యజమానులు, డ్రైవర్లు ఉద్యోగ నోటిఫికేషన్లకు దరఖాస్తు చేయడానికి, ఆన్‌లైన్‌లో డీడీలు చెల్లించడానికి, జిరాక్స్‌ల కోసం వస్తుంటారు. గతంలో రోజుకి రెండు మూడు గంటలే కరెంట్ ఉండేది. దీంతో ఏదైనా ఉద్యోగానికి దరఖాస్తు చేయాలన్నా, ఆన్‌లైన్‌లో పేమెంట్ చేయాలనుకున్నా చాలా ఇబ్బంది పడేది. గిరాకీ లేకపోయే సరికి ఆర్థికంగా కూడా నాకు ఇబ్బంది ఉండేది. ఇవాళ ఆ పరిస్థితి లేదు. కరెంట్ నిత్యం ఉంటుంది. సర్వీస్‌లో ఏదైనా ప్రాబ్లం ఎదురైతే తప్ప కరెంట్ అసలే పోవడం లేదు.

*- చెన్నోజు హరీశ్, ఇంటర్నెట్ నిర్వాహకుడు, జనగామ*





బచ్చన్నపేట : పల్లాకు స్వాగతం పలుకుతున్న పార్టీ శ్రేణులు, ప్రజలు, ఇన్‌సెట్‌లో టీ స్టాల్ యజమానితో మాట్లాడుతున్న పల్లా

# నేను పక్కా లోకల్..

- జనగామలోనే ఉంటా.. అభివృద్ధి చేస్తా
- నాలుగు పార్టీలు మారిన కొమ్మూరికి విమర్శించే అర్హత లేదు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- బచ్చన్నపేట మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటా ప్రచారం..

బచ్చన్నపేట, నవంబర్ 21 : ''ప్రత్యర్థులు నన్ను లోకల్ కాదంటున్నారు..నేను పక్కా లోకల్ వ్యక్తిని.. స్వయంగా సీఎం కేసీఆర్ నన్ను ఆశీర్వదించి జనగామకు పంపిండు.. ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా జనగామలోనే ఉండి మీకు సేవ చేస్తా.. మీతోనే శభాష్ పల్లా అనిపించుకుంటా''.. అని జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గోపాల్‌నగర్, బచ్చన్నపేట, ఆలింపూర్, వీఎస్సార్.నగర్, కట్కూర్, బండనాగారంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ప్రతి గ్రామం లో డప్పుచప్పుళ్లు, ఒగ్గుడోలు విన్యాసాలు, పటాకుల పేలుళ్ల మధ్య, పూలు చల్లుతూ ఘనస్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ నాలుగు పార్టీలు మారిన కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డికి నన్ను విమర్శించే హక్కు లేదు. నేను ఎమ్మెల్యే కాకముందే సీఎం దగ్గర రూ.1.50కోట్లు తెచ్చిన, మీరు ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే రూ.1500కోట్లు తెస్తానన్నారు. బచ్చన్నపేటలో జూనియర్, పాలిటెక్నిక్ కళాశాల తెప్పిస్తానన్నారు. సీఎం కేసీఆర్‌కు బచ్చన్నపేట అంటే అమితమైన ప్రేమ అన్నారు. అందుకే నాడు కరువుతో కొట్టుమిట్టాడిన బచ్చన్నపేట నేడు గోదావరి జలాలతో కళకళలాడుతుందన్నారు. గుడి చెరువు నీటితో నిండుకుండలా ఉందన్నారు. పేద ప్రజలకు ఘట్‌కేసర్‌లోని తన సొంత ఆసుపత్రి నీలిమాలో ఉచితంగా వైద్యం అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. చేనేతకు ప్రభుత్వం చేయూతనిస్తుందన్నారు. అర్హులందరికీ గృహలక్ష్మి అందిస్తామన్నారు. మత్స్యకారులకు అండగా నిలుస్తున్నామన్నారు. బుడిగ జంగాల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. బచ్చన్నపేటలో అతిథిగృహం మరమ్మతుకు కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ మాటలకు నమ్మి మోసపోవద్దన్నారు. బచ్చన్నపేటలో మార్కెట్‌యార్డు మంజూరు చేపిస్తామన్నారు. ప్రభుత్వం స్థలంలో ఫంక్షన్‌హాలు కట్టిస్తామన్నారు. 30పడకల ఆసుపత్రిని 50పడకలుగా అప్‌గ్రేడ్ చేయిస్తామన్నారు. ఆలింపూర్, వీఎస్సార్.నగర్, కట్కూర్, బండనాగారంలో సమస్యల పరిష్కారానికి పెద్ద పీట వేస్తానన్నారు. ఇప్పటి వరకు సబ్బండ వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలతో బీఆర్ఎస్ ముందుకు సాగుతుందన్నారు. మరిన్ని పథకాలు ప్రజలకు చేరాలంటే కారుగుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు వడ్డేపల్లి మల్లారెడ్డి, హరికృష్ణ, నరెడ్ల బాల్‌రెడ్డి, నర్సిములు, బాల్‌రెడ్డి, శ్రీనివాస్, కోనేటి స్వామి, చిట్టిబాబు, ముశిని సునీతారాజుగౌడ్, ఎంపీపీ బావండ్ల నాగజ్యోతీకృష్ణంరాజు, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చంద్రారెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీశ్‌రెడ్డి, అజీమ్, గోపి, వెంకటేశ్వర్‌డ్డి, రాజు, వెంకట్, శివరాత్రి కవిత, రాజనర్సు, శ్రీనివాస్‌రెడ్డి, రాములు, ముక్కెర తిరుపతిరెడ్డి, నరేందర్, షబ్బీర్, ఉపేందర్‌రెడ్డి, గుర్రపు బాలరాజు, సిద్దిరాంరెడ్డి, కొండి వెంకట్‌రెడ్డి, జావీద్, మహేందర్‌రెడ్డి, సిద్ధారెడ్డి, ఫిరోజ్, కావ్యశ్రీరెడ్డి, ఖలీల్, వెంకట్‌గౌడ్, లక్ష్మన్‌గౌడ్, నీల రమేశ్ పాల్గొన్నారు.

### 'పల్లా' సమక్షంలో భారీగా చేరికలు

కొడవటూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు మంగళవారం పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ ఆత్కూరి రమేశ్ సహా వెంకట్‌రె డ్డి, మ్యాక చిరంజీవి, గణేశ్, భానుచందర్, హరికుమార్, నీల సిద్ధులు, భాస్కర్‌రెడ్డి, అశోక్‌తోపాటు 90శాతం యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్న ఆశయంతో పార్టీలో చేరడం అభినందనీయమని అన్నారు. పని చేస్తున్న ప్రభుత్వానికే పట్టం కట్టాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కరికె కరుణాకర్, మినలాపురం కనుకయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.



29వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ దయాకర్, ధర్మపురి శ్రీనివాస్

## వార్డుల్లో హోరెత్తుతున్న ప్రచారం..

**వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు**

జనగామ, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ) : జనగామ పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, గులాబీశ్రేణులు ఎన్నికల ప్రచార వేగాన్ని పెంచారు. ఇంటింటికీకి వెళ్లి మహిళలను కలిసి ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. బీఆర్ఎస్ సర్కారు తొమ్మిదిన్నరేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని గుర్తు చేస్తూ.. ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన వివిధ కొత్త పథకాలు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రచారానికి ప్రజలు, మహిళలు, లబ్ధిదారుల నుంచి అనూహ్య స్పందన లభిస్తున్నది. మంగళవారం 29వ వార్డు గుండ్లగడ్డలో పల్లా గెలుపు కోసం కౌన్సిలర్ ముస్త్యాల దయాకర్, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు ధర్మపురి శ్రీనివాస్, చొల్లేటి వనజీరెడ్డి, నాయకులు పంతులు ప్రభాకర్‌రావు, పూస వెంకట్ సహా పొన్నాల టీంవర్క్ పాల్గొన్నారు. 20వార్డు కౌన్సిలర్ జూకంటి లక్ష్మీశ్రీశైలం, అధ్యక్షులు దామెర రాజు, ప్రధాన కార్యదర్శి జాయ శ్రీశైలం ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీకి చెందిన కొమ్మూరి యువసేన యూత్ నాయకులు సానికె శ్రీను, ఐల శేఖర్, శ్రీశైలం సహా 25మంది పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

### 'పల్లా' సమక్షంలో చేరికలు

జనగామ చౌరస్తా, నవంబర్ 21 : ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ జనగామ పట్టణ ఎస్సీసెల్ అధ్యక్షుడు మేకల స్వామి, ఉపాధ్యక్షులు బొట్ల సిద్ధులు, నర్సయ్య, భాస్కర్, క్రాంతితోపాటు వందమంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పల్లా తెలిపారు. కార్యక్రమంలో 30వ వార్డు కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్, ఇన్‌చార్జి మంద సురేశ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఊడ్గుల నర్సింహులు, సీనియర్ నాయకులు తిప్పారపు విజయ్, వార్డు అధ్యక్ష, కార్యదర్శులు పులి భరత్, గడిపె రాజ్‌కుమార్, బొట్ల సాయి, నర్ర నవీన్, పృధ్వీ, శ్రీకాంత్, సాయి, ఉదయ్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# ఇంటింటా బీఆర్ఎస్

- గడపగడపకూ వెళ్లి విస్తృత ప్రచారం
- అభివృద్ధిని వివరిస్తూ 'పలా'ను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్న శ్రేణులు

జనగామ చౌరస్తా, నవంబర్ 21 : బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని 30 వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునాలింగయ్య, వైస్‌చైర్మన్ మేకల రాంప్రసాద్, కౌన్సిలర్లు తాళ్ల సురేశ్‌రెడ్డి, మల్లవరం అరవింద్‌రెడ్డి, గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, బండ పద్మాయాదగిరిరెడ్డి, పగిడిపాటి సుధాసుగుణాకర్‌రాజు, వాంకుడోత్ అనిత, దేవరాయ నాగరాజు, నీల శ్రీజ, పాక రమ, గుర్రం భూలక్ష్మీనాగరాజు, మల్లిగారి చంద్రకళా రాజు, పేర్ని స్వరూప, మారబోయిన పాండు, జూకంటి లక్ష్మి, కర్రె శ్రీనివాస్, బాల్దె కమలమ్మ, సమద్, ముస్త్యాల దయాకర్, బొట్ల శ్రీనివాస్‌తో ఆయా వార్డుల అధ్యక్ష, కార్యదర్శులు, మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు చెంచారపు పల్లవి నేతృత్వంలో బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో, డమ్మీ ఈవీఎంతో పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం చేపట్టారు. కారు గుర్తుకు ఓటేసి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఒకటవ వార్డు ఇన్‌చార్జి కేశిరెడ్డి రాకేశ్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ సేవెల్లి మధుసూదన్, మాజీ కౌన్సిలర్ కన్నారపు ఉపేందర్, అధ్యక్ష, కార్యదర్శులు తాళ్లపల్లి సురేశ్, మోతె ఐలయ్య, 3వ వార్డు గౌరవ అధ్యక్షుడు బుచ్చయ్య, అధ్యక్ష కార్యదర్శులు అబ్బాస్, అంబటి రాజయ్య, సీనియర్ నాయకులు జనగామ సత్తిరెడ్డి, సయ్యద్, ప్రదీప్, రాజేందర్, వంశీకృష్ణ, కల్లెపు ప్రవీణ్, పర్వతం శ్రీనివాస్ పాల్గొన్నారు.

### 'పల్లా'ను భారీ మెజార్టీతో గెలిపించాలి

తరిగొప్పుల : బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు పిలుపునిచ్చారు. మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బట్టు సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించి ముఖ్యకార్యకర్తల సమావేశానికి పార్టీ రాష్ట్ర నాయకులు బక్క నాగరాజుయాదవ్, గద్దల నర్సింగరావు ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమష్టిగా పని చేసి 'పల్లా'ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

కార్యక్రమంలో సర్పంచులు ముక్కెర బుచ్చిరాజుయాదవ్, దామెర ప్రభుదాస్, బీఆర్ఎస్ కోఆర్డునేటర్ జొన్నగోని కిష్టయ్య గౌడ్,చెర్యాల మార్కెట్ డైరెక్టర్ వంగ రామరాజు, ఫ్యాక్స్ డైరెక్టర్లు సుంకరి రాజయ్య, ఎండబట్ల అమరేందర్,అంజయ్య,మాజీ ఎంపీపీ నూకల కష్ణమూర్తి,గోలీ సతీష్,నేతుల సత్తయ్య, నాగపురి సదానందం, పంగ కిరణ్,ముక్కెర రాఘరాజ్ యాదవ్,శ్రీనివాస్,మహ్మమద్ షాఫీ,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

### 'బంగారు తెలంగాణే లక్ష్యం'

బంగారు తెలంగాణ సాధనే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ లక్ష్యమని, మళ్లీ అధికారంలోకి వస్తే తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని బీఆర్ఎస్ తరిగొప్పుల మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్మోహన్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు జొన్నగోని సుదర్శన్‌గౌడ్, ముద్దసాని వెంకట్‌రెడ్డి, చేర్యాల మార్కెట్ డైరెక్టర్ వంగ రామరాజుగౌడ్, వైస్ ఎంపీపీ చెన్నూరి ప్రమీలాసంజీవ, ఎంపీటీసీలు అర్జుల మధుసూదన్‌రెడ్డి, భూక్యా జూంలాల్‌నాయక్ పాల్గొన్నారు.

### నేడు ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాక


నేడు తరిగొప్పుల మండల కేంద్రానికి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఇంటింటా ప్రచారంలో పాల్గొనేందుకు వస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మీహన్‌రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీలు, ఫ్యాక్స్ డైరెక్టర్లు, గ్రామశాఖ అధ్యక్షులు, యూత్ నాయకులు, కార్యకర్తలు, అభిమనులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

### జోరుగా ప్రచారం

జనగామ రూరల్ : మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి విజయం కోరుతూ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో జోరుగా ప్రచారం నిర్వహించారు. గడపగడపకూ వెళ్లి చేసిన అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరారు.

### అభివృద్ధికి అండగా నిలవండి

నర్మెట : సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందని, ప్రజలు అభివృద్ధికి అండగా నిలువాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బక్క నాగరాజుయాదవ్, గద్దల నర్సింగరావు కోరారు. మండలంలోని గండిరామవరం గ్రామంలో బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని గెలుపు కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మద్దూరు మండల మాజీ అధ్యక్షుడు తాడెం శ్రీనివాస్, వజ్జ పరశురాములు, మహ్మద్ షఫీ, చేర్యాల మార్కెట్ డైరెక్టర్ బావండ్లపల్లి రాజు, సర్పంచ్ జాల శ్వేత, గ్రామ అధ్యక్షుడు జినుక రవి, గద్దల విజయ్‌కుమార్, , గద్దల కిరణ్, తుప్పుడు భిక్షపతి పాల్గొన్నారు.



3వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ సుధా



తరిగొప్పుల : మాట్లాడుతున్న రాష్ట్ర నాయకులు